క్లుప్తంగా

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం



కుటుంబీకులకు ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న రమణారావు, వైఎస్సార్ సీపీ నాయకులు

అమలాపురం టౌన్: అల్లవరం మండలం దేవ గుప్తం శివారు అరవపాలేనికి చెందిన పోతు మూడి ప్రేమ్‌చంద్ రెండు కిడ్నీలు పాడై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రేమ్ చంద్ వైద్య ఖర్చుల నిమిత్తం గుడ్ సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు కుంచే వెంకట రమణారావు బాధితుని కుటుంబానికి రూ.50 వేలు సమకూర్చారు. అమలాపురంలోని ఫౌండేషన్ కార్యాలయంలో రమణారావు రూ.50 వేల చెక్కును బాధిత కుటుంబానికి గురువారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సాధనాల శ్రీను, నేలపూడి సుగంధ కుమార్, కంచర్ల జాన్సన్, రొక్కాల బాబ్జి, నాగాబత్తుల రాంబాబు, కటికదల రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. రమణారావుకు కిడ్నీ బాధితుని కుటుంబీకులు, బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడు కామేశ్వరరావుకు సత్కారం

అమలాపురం టౌన్: ఈ నెలాఖరుకు ఉద్యోగ విరమణ చేయనున్న అమలాపురం మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బందా రత్నాకర కామేశ్వరరావుకు స్థానిక రవీంద్రా విద్యా సంస్థల ప్రాంగణంలో గురువారం సాయంత్రం ఘన సత్కరించారు. విశ్రాంత తెలుగు పండితులు మండలీక ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభకు ముఖ్య అతిథిగా కోనసీమ సైన్స్ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సీవీ సర్వేశ్వరశర్మ పాల్గొని ప్రసంగించారు. 40 ఏళ్ల పాటు విద్యా సేవలు అందించిన ప్రధానోపాధ్యాయుడు కామేశ్వరరావు వృత్తి పరమైన అంకిత భావానికి ఆయనను అభినందించారు. రవీంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ గిడుగు నాగేశ్వరరావు, కరస్పాండెంట్ ఆచంట ప్రభావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సత్కార సభలో పాల్గొని ప్రధానోపాధ్యాయుడు కామేశ్వరరావు సేవలను కొనియాడారు.

ఆక్రమణల తొలగింపు

అమలాపురం రూరల్: అమలాపురం పట్టణంలో ట్రాఫిక్ రద్దీ సమస్య పరిష్కారం కోసం ఈదరపల్లి బ్రిడ్జి వద్ద మరో వంతెన నిర్మించేందుకు అక్కడ ఆక్రమణలను అధికారులు తొలగిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆక్రమణలను రెవెన్యూ అధికారులు గురువారం కూల్చివేయిస్తున్నారు. తహసీల్దార్ అశోక్ ప్రసాద్, ఆర్ఐ సాధనాల ఎల్లేశ్వరరావు, వీఆర్‌ఓలు రాజేష్, వినోద్ వాసు ఆధ్వర్యంలో ఈ ఆక్రమణల కూల్చివేత ప్రక్రియ కొనసాగుతోంది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పట్టణ సీఐ వీరబాబు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈదరపల్లి బ్రిడ్జి నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న 50 అడుగుల వరకూ ఆక్రమణలను తొలగించారు.

వృత్తి నైపుణ్య శిక్షణను వినియోగించుకోవాలి

యానాం: వృత్తి నైపుణ్యశిక్షణా తరగతుల్లో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి పేర్కొన్నారు. గురువారం జాతీయ విద్యావిధానం-2020లో భాగంగా అటల్ ఇంక్యుబేషన్ సెంటర్, పుదుచ్చేరి ఇంజనీరింగ్ కళాశాల ఫౌండేషన్, జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో మూడురోజుల పాటు జరిగిన వృత్తినైపుణ్యశిక్షణా తరగతులు గురువారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో చింతా రవిప్రశాంత్, కెరీర్, ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ ఏవీవీఎస్‌మూర్తి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ ప్రసాద్, ముత్యాలు పాల్గొన్నారు.

మన మిత్ర యాప్‌తో 250 ప్రభుత్వ సేవలు

తాళ్లరేవు: ప్రభుత్వం రూపొందించిన మన మిత్ర యాప్‌తో వాట్సాప్ ద్వారా 250 సేవలు పొందవచ్చని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తెలిపారు. గురువారం పి.మల్లవరం పంచాయతీ కార్యాలయం వద్ద యాప్ కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ పంపన రామకృష్ణ, వైస్ ఎంపీపీ డి.నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించిన రైతులు

అమలాపురం రూరల్: జీవనాధార హక్కులను కాపాడడానికి తక్షణ జోక్యం కోరుతూ జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు మండలంలోని సవరప్పాలెం, వన్నె చింతలపూడి, ఉప్పలగుప్తం మండలం గోపవరం, సిరిపల్లి గ్రామాల రైతులు ఫిర్యాదు చేశారు. సమనస నీటి పారుదల లాక్ వ్యవస్థ నిర్వహణ సరిగా లేక వరి పొలాలను వరదలతో నాశనం చేస్తోందని, మా పంటలకు ముప్పు వాటిల్లిస్తోందని తెలిపారు. సమనస నుంచి ఎస్.యానం చెరువుల వరకు విస్తరించి ఉన్న సమనస నీటిపారుదల వ్యవస్థ లాక్ గేట్లు ముందస్తు సమాచారం లేకుండా ఎత్తివేయడంతో తమ పొలాలు మునిగిపోతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. వరి పంటలు కోత వరకు గేట్లను మూసి వేయాలని జలవనరు శాఖకు ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేసినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని, దీనివల్ల పంటను కోల్పోయి నష్ట పోతున్నామన్నారు. అధికారులు పట్టించుకోవడంలేదని, మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించాయని, తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

కోతలు.. ప్రజల వెతలు

- ఈదురు గాలులకు కూలిన విద్యుత్ టవర్
- అంధకారంలో శివారు గ్రామాలు
- విద్యుత్ కోతలతో అల్లాడిపోతున్న ఆక్వా రైతులు



విద్యుత్ శాఖ పర్యవేక్షణలో టవర్ పనులు చేస్తున్న సిబ్బంది

కాట్రేనికోన: రెండు రోజుల క్రితం వీచిన ఈదురు గాలులకు కోటిపల్లి సమీపంలో విద్యుత్ టవర్ కుప్ప కూలిపోవడంతో కరెంట్ కోతను విధించారు. ఈ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఆక్వా రైతులు అల్లాడిపోతున్నారు. కోటిపల్లి సమీపంలో టవర్ కుప్పకూలిపోవడంతో కాట్రేనికోన, చెయ్యేరు సబ్ స్టేషన్లకు వచ్చే విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. టవర్ కూలిపోయి రెండు రోజులు గడచినా ఇంకా పనులు పూర్తి చేయలేదని, విద్యుత్ వెలుగులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఆక్వా సాగుకు అవస్థలు పడుతున్నామని రైతుల ఆవేదన చెందుతున్నారు.

భీమవరం నుంచి విద్యుత్ సరఫరా

విద్యుత్ అధికారులు టవరు నిర్మాణానికి అవసరమైన సామగ్రి సమకూర్చుకుని గురువారం పనులు ప్రారంభించారు. కాట్రేనికోన, చెయ్యేరు సబ్‌స్టేషన్లకు గృహ అవసరాల నిమిత్తం విద్యుత్ సరఫరా ఇచ్చేందుకు భీమవరం నుంచి తీసుకున్నారు. చెయ్యేరు, కాట్రేనికోన ఫీడర్లకు గంట సమయం చొప్పున కోతలతో విద్యుత్ సరఫరా చేస్తున్నారు. అయితే రాత్రి వేళ సుమారు మూడు గంటల కంటే ఎక్కువ సరఫరా నిలిచిపోవడంతో చేపలు, రొయ్యల రైతుల పంటను రక్షించుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు.

జనరేటర్లతో అధిక భారం

విద్యుత్ కోతలు అధికం కావడంతో ఆక్వా రైతులు చేపలు, రొయ్యలు చెరువులకు ఆక్సిజన్ అందించేందుకు అధిక భారమైంది. ఆయిల్ జనరేటర్లు, ఇంజన్లతో చేపలు, రొయ్యలకు ఆక్సిజన్ అందించి రక్షించుకుంటున్నారు. కార్పొరేట్ సంస్థలు, పెద్ద రైతుల విద్యుత్ సరఫరాలో అంతరాయం వచ్చినప్పుడు పంటను పూర్తి స్థాయిలో రక్షించుకునేందుకు జనరేటర్లు సిద్ధం చేసుకుంటారు. చిన్న, సన్నకారు రైతులు పెట్టుబడులు పెట్టే పరిస్థితులు లేకపోవడంతో ఆక్సిజన్ సరిపడక చేపలు, రొయ్యలు మృత్యువాత పడుతున్నాయి. అసలే రొయ్యలు ధరలు క్షీణించడం, మేతలు, మందులు, పెంపకం ఖర్చులు అధికం కావడంతో ఆయిల్ జనరేటర్లతో ఏరియేటర్లను తిప్పడం రైతులకు పెను భారంగా మారింది.

అంధకారంలో శివారు గ్రామాలు

కాట్రేనికోన సబ్ స్టేషన్ పరిధిలోని శివారు ప్రాంతాలు రాత్రి రెండు గంటల కూడా విద్యుత్ సరఫరా లేక పోవడంతో అందకారంలో ఉన్నాయి. ఉప్పూడి, పల్లంకుర్రు, కందికుప్ప, బలుసుతిప్ప, కొత్తపాలెం, మొల్లేటిమొగ, పోర, గచ్చకాయల పోర, నాగపట్టణం, చిర్రయానం, నీళ్ళరేవు, దొంతికుర్రు, గెద్దన పల్లి, నడవపల్లి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతంత మాత్రంగానే ఉండడంతో అంధకారంలో ఉన్నాయి. కనీసం మొబైల్ చార్జింగ్ పెట్టుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవి కాలం లోవోల్టేజి సమస్యతో ఇబ్బందులు పడుతున్న విద్యుత్ వినియోగదారులకు, టవరు కుప్పకూలిపోవడంతో విద్యుత్ అంతరాయం రావడం రైతులకు పుండు మీద కారం చల్లినట్లు ఉంది. కాట్రేనికోన, చెయ్యేరు సబ్ స్టేషన్‌లో ఫవర్ ట్రాన్సు ఫార్మర్స్ వేసి లోకెపాసిటితో సరఫరా చేయడంతో లోవోల్టేజి సమస్య అధికంగా ఉంది.

చీకటిలో ఉంటున్నాం

రెండు రోజులుగా చీకటిలోనే ఉంటున్నాం. రాత్రి విద్యుత్ సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడ్డాం. టవరు పడిపోవడంతో సరఫరా పోయింది. రాత్రి వేళ రెండు గంటలు మాత్రమే సరఫరా ఉంది. లోవోల్టేజి, విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

– చెక్కా శ్రీనివాసరావు, నాగపట్టణం

జరుగుతున్న టవర్ పనులు

ఇటీవల గాలులకు టవర్ కుప్ప కూలిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భీమవరం లైన్ నుంచి తీసుకుని గృహ అవసరాలకు వంతుల వారీగా సరఫరా చేస్తున్నాం. టవరు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

– ఎం.శ్రీనివాసరావు, సబ్ ఇంజినీర్, కాట్రేనికోన

ఐఐహెచ్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ మోహన్



అమలాపురం టౌన్: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజిషియన్స్ (ఐఐహెచ్‌పీ) రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడిగా అమలాపురానికి చెందిన హోమియో నిపుణుడు డాక్టర్ బీఎస్ మోహన్ నియమితులయ్యారు. ఈనెల 13న గుంటూరులోని హిందూ ఫార్మసీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన రాష్ట్ర శాఖ సదస్సు డాక్టర్ మోహన్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకుంది. ఈ సదస్సు 2025-27 సంవత్సరానికి రాష్ట్ర శాఖకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుందని డాక్టర్ మోహన్ తెలిపారు. ఈయన గతంలో ఐఐహెచ్‌పీ కోనసీమ కన్వీనర్‌గా పనిచేశారు. ప్రస్తుతం జర్మనీలోని అంతర్జాతీయ హోమియో వైద్య సంఘం మెంబర్‌గా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కోనసీమ శాఖ మెంబర్‌గా సేవలు అందిస్తున్నారు. న్యూఢిల్లీ నీతి ఆయోగ్‌చే గుర్తింపు పొందిన ఐపీహెచ్ ఫౌండేషన్‌కు ఫౌండర్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. మోహన్‌ను జిల్లాలోని హోమియో వైద్యులు అభినందనలు తెలిపారు.

వైఎస్సార్ సీపీ యువజన విభాగాల నియామకం

అమలాపురం టౌన్: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు చెందిన మండలాల పార్టీ యువజన విభాగ కమిటీల అధ్యక్షులను పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది. రాజోలు నియోజకవర్గంలోని మలికిపురం మండల పార్టీ యువజన కమిటీ అధ్యక్షుడిగా కొప్పిశెట్టి హేమ పూర్ణ రాము, మామిడికుదురు మండల (పార్ట్) అధ్యక్షుడిగా ఉచ్చుల మోహన్, రాజోలు మండల అధ్యక్షుడిగా వాసంశెట్టి శ్రీహరి, సఖినేటిపల్లి మండల అధ్యక్షుడిగా గేదెల చిట్టిబాబును నియమించింది. అమలాపురం నియోజవర్గంలో అమలాపురం పట్టణ అధ్యక్షుడిగా ఫణి దూడల, రూరల్ మండల అధ్యక్షుడిగా కేతా భానుతేజ, అల్లవరం మండల అధ్యక్షుడిగా బళ్ల శ్యామ్‌కుమార్, ఉప్పలగుప్తం మండల అధ్యక్షుడిగా ఓగూరి విజయ్‌కుమార్ నియమితులయ్యారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని రామచంద్రపురం పట్టణ అధ్యక్షుడిగా శలగల మధురాజు, రామచంద్రపురం మండల అధ్యక్షుడిగా తెలగాని సూర్య ప్రకాష్, కాజులూరు మండల అధ్యక్షుడిగా పింకె వెంకట రమణ, కె.గంగవరం మండల అధ్యక్షుడిగా మేడిశెట్టి గోవిందరాజును నియమించింది. పి.గన్నవరం నియోజకవర్గంలోని అయినవిల్లి మండల అధ్యక్షుడిగా కుసుమ వెంకటరమణ, అంబాజీపేట మండల అధ్యక్షుడిగా సూదాబత్తుల రామారావు, మామిడికుదురు మండల (పార్ట్) అధ్యక్షుడిగా మట్టపర్తి శ్రీమన్నారాయణ, పి.గన్నవరం మండల అధ్యక్షుడిగా మట్టపర్తి సోమశేఖర్‌లను పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను క్రమబద్ధీకరించాలి

అల్లవరం: వైద్య ఆరోగ్య శాఖలో ఆరేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల ఆయూష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం వెంటనే క్రమబద్ధీకరించాలని బెండమూర్లంక పీహెచ్‌సీ ముందు సీహెచ్‌ఓలు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీహెచ్‌ఓలపై ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా ఫకార్డులతో నిరసన తెలిపారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈబీ రాజు, అమల, దివ్యజ్యోతి, పద్మ, మేరీ సునీలా, శృతి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ కొత్తలంక పీహెచ్‌సీలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లగా పని చేస్తున్న ఉద్యోగులు గురువారం పీహెచ్‌సీ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

అమలాపురం రూరల్: తమను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ పేరూరు పీహెచ్‌సీ వద్ద సీహెచ్‌ఓలు ధర్నా నిర్వహించారు.

తాళ్లరేవు: ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో ఆరేళ్లుగా పనిచేస్తున్న తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌లు డిమాండ్ చేశారు. గాడిమొగ పీహెచ్‌సీ వద్ద వారు నిరసన చేపట్టారు.

జగ్గిరెడ్డికి పార్టీ నాయకుల అభినందన



జిల్లా పార్టీ అధ్యక్షుడు జగ్గిరెడ్డిని పుష్పగుచ్ఛంతో అభినందిస్తున్న వెంకటేశ్వరరావు, గిరిజాకుమారి



జగ్గిరెడ్డిని సత్కరించి అభినందిస్తున్న అమలాపురం వైఎస్సార్ సీపీ నాయకులు

ఉప్పలగుప్తం: జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిని మండలానికి చెందిన పలువురు నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వంగా గిరిజాకుమారి గోపాలపురం ఆయన నివాసంలో కలసి దుశ్శాలవా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. జగనన్నను మళ్లీ సీఎం చేసుకునేలా ఆయా విభాగాల్లో కమిటీలను పటిష్టం చేయాలని జగ్గిరెడ్డి వారికి సూచించారన్నారు. వారి వెంట పార్టీ నాయకులు యాళ్ల చిన్నా, ఆకుల అర్జున్‌రావు ఉన్నారు.

జగ్గిరెడ్డిని సత్కరించిన వైఎస్సార్ సీపీ నేతలు

అమలాపురం టౌన్: వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిని అమలాపురానికి చెందిన పార్టీ నాయకులు గురువారం ఘనంగా సత్కరించారు. జగ్గిరెడ్డి స్వగ్రామం రావులపాలెం మండలం గోపాలపురానికి అమలాపురం పార్టీ నాయకులు వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు. నాయకులు వంటెద్దు వెంకన్నాయుడు, కల్వకొలను ఉమ, తిక్కా బాబి, గొల్లపల్లి బాబి తదితరులు జగ్గిరెడ్డిని సత్కరించి అభినందించారు.

రామరాజ్యాన్ని తిరిగి తెచ్చుకోవాలి

కో-ఆర్డినేటర్ శ్రీకాంత్



ఎన్.కొత్తపల్లిలో మహిళ నుంచి సమస్యలు తెలుసుకుంటున్న కో ఆర్డినేటర్ శ్రీకాంత్

ఉప్పలగుప్తం: పేద ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తూ రామరాజ్యం లాంటి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనను, ఆ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తెచ్చుకోవాలని అమలాపురం నియోజకవర్గం కో–ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ అన్నారు. నియోజకవర్గానికి ఈశాన్య ప్రాంతమైన ఎస్.కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధి నల్లవారిపేటలో శ్రీకాంత్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కార్యకర్తలతో కలిసి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న మహిళలను కలుసుకుంటూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తుందా లేదా అని ఆరా తీశారు. సూపర్ సిక్స్ మోసపూరిత హామీలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో పేదల సంక్షేమాన్ని చూసే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఉప్పలగుప్తం, అల్లవరం మండలాల అధ్యక్షుడు బద్రి బాబ్జి, కొనుకు బాబూజీ, జెడ్పీటీసీలు గెద్దం సంపదరావు, కొనుకు గౌతమి, పందిరి శ్రీహరి రామ్ గోపాల్, రాష్ట్ర కార్యదర్శులు దంగేటి రాంబాబు, బొడ్డు నాగేశ్వరరావు, సర్పంచులు కుంచే చిట్టికుమారి, కడిమి చిన్నవరాజు, యర్రంశెట్టి రామచంద్రరావు, ఎంపీటీసీ మండల సమైక్య అధ్యక్షుడు పెట్టా అప్పారావు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వంగా గిరిజాకుమారి, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చీకట్ల కిషోర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు లంకే సూరిబాబు, సొసైటీ మాజీ అధ్యక్షుడు నడింపల్లి వాసురాజు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు యనమదల పల్లంరాజు, జేసీఎస్ కన్వీనర్ కోటం లోవరాజు, పార్టీ నాయకులు కుంచే చిన్ని, కొంకి బాలకృష్ణ, అంగానీ సాంబశివరావు పాల్గొన్నారు.

ఆహార నాణ్యత లోపంపై చర్యలు తీసుకోవాలి

- వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జోనల్ అధ్యక్షుడు రమేష్



గురుకుల పాఠశాలను సందర్శించిన నాయకులు

ముమ్మిడివరం: తానేల్లంక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ ఉభయ గోదావరి జిల్లాల విద్యార్థి విభాగం జోనల్ అధ్యక్షుడు జిల్లెల రమేష్ ఆరోపించారు. వంట నిర్వాహకులు పురుగులు పట్టిన వంకాయలు, పాడైన కూరగాయలు వండుతున్నారంటూ వచ్చిన ఆరోపణలపై గురువారం ఆయన పాఠశాలను సందర్శించారు. గురుకుల పాఠశాలలో నెలకొన్న దుర్భర పరిస్థితులు తమను దిగ్భ్రాంతికి గురి చేశాయన్నారు. అపరిశుభ్రత వాతావరణంతోపాటు పరిసరాలపై తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదులు వాస్తమే అని తెలపారు. అధికారుల తనిఖీలో వాస్తవాలు బయట పడడంతో యాజమాన్యం నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మిండగుదటి శిరీష్, ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు తోరం గౌతమ్, గంటి ఆకాష్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

గురుకులంలో అవకతవకలపై విచారణ



గురుకుల పాఠశాలలో సిబ్బందిని విచారిస్తున్న ఆర్డీఓ మాధవి తదితరులు

ముమ్మిడివరం: తానేల్లంక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గత మూడు రోజులుగా వస్తున్న ఆరోపణలపై గురువారం అమలాపురం ఆర్డీఓ కె.మాధవి విచారణ చేశారు. గురుకుల పాఠశాలలో పిల్లలకు పెట్టే ఆహారం నాణ్యత లేకపోవడం, పాడైన సరుకులు, కూరగాయలతో వంటలు చేయడం, పరిసరాలు అపరిశుభ్రత, పలువురు పిల్లలను ఎలుకలు కరవడం వంటి విషయాలపై పేరెంట్స్ కమిటీ సభ్యులు పలు ఆరోపణలు చేశారు. ఈనేపథ్యంలో జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశాల మేరకు నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మతో కలిసి ఆమె పాఠశాలను సందర్శించి విచారణ చేశారు. పేరెంట్స్ కమిటీ సభ్యులను విచారించి అవకతవకలపై సమాచారం సేకరించారు. ప్రిన్సిపాల్ గంగా భవాని, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులను విచారించారు. తరగతి, వసతి, వంట గదులను పరిశీలించారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ గుర్తించిన పాడైన చింతపండు, ఇంకా వంట సరుకులు, నిల్వ చేసే స్టోర్‌రూమ్‌లో ఉండడం గుర్తించి వెంటనే బయటకు తీసేయమని ఆదేశించారు. పిల్లలు ఉపయోగించే బాత్‌రూమ్ అపరిశుభ్రంగా ఉండడం, రూం కిటికీలకు మెస్‌లు లేకపోవడం, ఎలుకలు నేరుగా వసతి గదిలోకి వచ్చి కరుస్తున్నట్టు గుర్తించారు. విచారణ అనంతరం పూర్తి నివేదికను కలెక్టర్‌కు నివేదిస్తామని ఆర్డీఓ మాధవి తెలిపారు.

సమర్థవంతంగా లోక్ అదాలత్ నిర్వహణ

జిల్లా న్యాయమూర్తి నరేష్‌కు న్యాయవాదుల సత్కారం



నరేష్ దంపతులను సత్కరించిన న్యాయవాదులు

అమలాపురం టౌన్: స్థానిక రెండో అదనపు కోర్టు జిల్లా న్యాయమూర్తిగా వి.నరేష్ లోక్‌అదాలత్‌లను సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా కేసులను త్వరితగతిన పరిష్కరించారని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరిన సాయి అన్నారు. అమలాపురంలో జిల్లా న్యాయమూర్తిగా పనిచేస్తూ అనకాపల్లి జిల్లాకు బదిలీపై వెళుతున్న నరేష్‌ను బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. స్థానిక కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ భవనంలో గురువారం జరిగిన ఈ సత్కార సభకు అసోసియేషన్ అధ్యక్షుడు సాయి అధ్యక్షత వహించారు. కోర్టు భవనాల ప్రాంగణంలో కోర్టు గుమాస్తాలకు భవనానికి హైకోర్టు ద్వారా స్థలాన్ని ఇప్పించిన ఘనత న్యాయమూర్తి నరేషదేనని గుర్తు చేశారు. తీర్పులను నిష్పక్షపాతంగా ఇచ్చి జిల్లాలో కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరించారని న్యాయవాదులు పేర్కొన్నారు. చివరగా జిల్లా న్యాయమూర్తి నరేష్ దంపతులను బార్ అసోసియేషన్ తరఫున న్యాయవాదులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు డీబీ లోక్, నల్లా ప్రభాకర్, ఎండీ ఆజామ్, పర్వత సూర్యప్రకాశరావు, చప్పిడి పట్టాభిరామారావు, పెయ్యల శ్రీనివాసరావు, మాకిరెడ్డి ఆదినారాయణ, బార్ అసోసియేషన్ కార్యదర్శి నందిక శ్రీనివాసరావు తదితరులు పాల్గొని న్యాయమూర్తి సేవలను కొనియాడారు.

రోగి మృతి ఘటనపై ఎమ్మెల్యే ఆగ్రహం

యానాం: కడుపు నొప్పితో చికిత్స కోసం యానాం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగిపై నిర్లక్ష్యం వహించడమే కాకుండా అంబులెన్స్‌లో వైద్య సిబ్బందిని, సహాయకుడిని తీసుకువెళ్లకుండా కాకినాడ పంపడంపై ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఆర్ఏఓ ఆఫీసులో వైద్యులు, డీడీ రవిశంకర్ తదితరులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ యానాం జీజీహెచ్‌లో అత్యవసర వైద్యం అందని పరిస్థితి నెలకొందని దీంతో పలువురు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పెషలిస్ట్ వైద్యుల నియామకం, టెక్నీషియన్ల నియామకం తదితర వాటికి సంబంధించి నోట్‌ఫైల్ సిద్ధం చేయాలని ఆర్ఏఓ మునిస్వామి, డీడీ రవిశంకర్‌ను ఆదేశించారు. అదేవిధంగా 24 గంటలూ అంబులెన్స్ సేవలు ఉండాలని, డ్రైవర్లు, సంబంధిత విభాగ నర్సులు సైతం అంబులెన్స్‌లో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సిబ్బంది ధోరణిని మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి ఉంటుందని ఆయన అన్నారు. మున్సిపాలిటీ పరధిలో చెత్తను పందుల్లంక వద్ద వేయడానికి నిర్ణయించినట్టు చెబుతున్నారని తక్షణం మున్సిపల్ అధికారులు స్పందించి ఆ ప్రాంతంలో చెత్తను తరలించాలని ఎమ్మెల్యే అశోక్ కోరారు. పీడబ్ల్యూడీ ఏఈఈకాళ్ల నాగరాజు పాల్గొన్నారు.

గోపాల్‌నగర్ శిథిల కల్వర్టు ఎమ్మెల్యే పరిశీలన

గోపాల్‌నగర్‌లో గాంధీనగర్ ప్రాంతంలో గత రెండేళ్లుగా శిథిలమైన కల్వర్టును గురువారం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ పరిశీలించారు. దీని స్థానంలో నూతన కల్వర్టు నిర్మాణం చేపట్టాలని పీడబ్ల్యూడీ ఏఈనాగరాజు, జేఈ ప్రసాద్‌లను ఆదేశించారు. గ్రామపెద్దలు సతీష్, బొర్రా బాబ్జి, రావి మురళీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

నిత్యావసరాల వితరణ

అమలాపురం రూరల్: స్థానిక ఎల్ఐసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని గురువారం ఈదరపల్లిలో హరి మనో వికాసా కేంద్రానికి రూ.8వేలు విలువ చేసే ఆహార పదార్థాలు, 75 కేజీల బియ్యం, ఆయిల్, పప్పు దినుసులు అందించారు. ఎల్ఐసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు మడికి శ్రీరాములు, కె.చక్రవర్తి, వి.ప్రసన్న కుమార్, కె.క్రీస్తురాజు, కె.మనోజ్ కుమార్, ఆర్. శ్రీనివాస్ నాయక్, ఉద్యోగులు రేవు శామ్యూల్, గోసంగి సత్యనారాయణ, యస్. ఏసుదాసు, కడిమి సురేష్, ఉందుర్తి శ్రీనివాస్,గంటి సత్యనారాయణ ఈ సామగ్రిని గురువారం అందించారు.

ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా

అమలాపురం రూరల్: నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు1/2019 సర్క్యులర్ అన్ని డిపోల్లో అమలు చేయాలని, అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలని ఉద్యోగులు గురువారం ధర్నా నిర్వహించారు. ప్లెకార్డులు చేతపట్టుకుని అంబేడ్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి పి.రాంబాబు, డిపో అధ్యక్షుడు డిపో అధ్యక్షుడు ఎండీ హౌలియా ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. రీజినల్ కార్యదర్శి పి.రాంబాబు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని, గ్యారేజీ ఉద్యోగులకు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యదర్శి మణి రాజు గ్యారేజ్ కమిటీ కార్యదర్శి గౌరీనాథ్, డిపో కమిటీ నాయకులు పాల్గొన్నారు.

దాడులు చేస్తున్న వారిపై చర్యలు చేపట్టాలి

తాళ్లరేవు: జి.వేమవరం గ్రామానికి చెందిన కొందరు తమను రహదారిపై తిరగనీయకుండా ఇబ్బందులకు గురిచేస్తూ, దాడులకు పాల్పడుతున్నారని గ్రామానికి చెందిన నూరంపూడి అర్జునరావు, నూకరత్నం దంపతులు కోరంగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు స్టేషన్ వద్ద విలేకరులతో మాట్లాడారు. 20 ఏళ్ల క్రితం సిమెంటు రహదారి వేసినప్పటికీ ఎటువంటి గొడవలు లేవని, గత ఫిబ్రవరి నుంచి ముగ్గురు వ్యక్తులు రోడ్డు స్థలం తమదంటూ దౌర్జన్యం చేసి రాత్రి వేళల్లో గొడవలకు దిగుతున్నారని ఆరోపించారు. పోలీసులు కేసు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కేసుకు సంబంధించి అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కోరంగి ఎస్సై పి.సత్యనారాయణ తెలిపారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

అమలాపురం రూరల్: పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారని శిశు సంక్షేమ శాఖ పీడీ శాంతి కుమారి అన్నారు. గురువారం ఐసీడీఎస్ అమలాపురం ప్రాజెక్ట్ అధికారి వై.విజయశ్రీ ఆధ్వర్యంలో ప్రాజెక్టు కార్యాలయం వద్ద పౌష్టికాహార పక్షోత్సవం, భేటీ బచావో –భేటీ పడావో కార్యక్రమాలను నిర్వహించారు. పీడీ శాంతికుమారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు.

సాకుర్రులో విశ్రాంత కరణం మృతి

అమలాపురం రూరల్: సాకుర్రు గ్రామానికి విశ్రాంత కరణం అజ్జరపు నాగేశ్వరరావు(75) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఇప్పటికీ గ్రామస్తులు ఆయనను కరణం అని పిలుస్తూనే ఉంటారు. 60 సంవత్సరాలుగా గ్రామ ఉత్సవ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. ఆయన మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కరణం భౌతికాయం వద్ద పలువురు శ్రద్ధాంజలి ఘటించారు. కరణం కుటుంబ సభ్యులను రాజోలు వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు, వైస్ ఎంపీపీ పోలమూరి బాలకృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గుత్తుల చిరంజీవి రావు నాయకులు సంతాపం తెలిపారు.

పారిశుధ్య ట్రాక్టర్‌లో ప్రైవేటు సామగ్రి తరలింపుపై ఫిర్యాదు

తాళ్లరేవు: జార్జీపేట గ్రామ పంచాయతీలోని కడలివారి వీధిలో నిర్మిస్తున్న డ్రైన్‌కు సంబంధించిన సామగ్రిని కాంట్రాక్టరు పంచాయతీకి చెందిన పారిశుధ్య ట్రాక్టర్‌పై తరలించడాన్ని స్థానిక నాయకులు ఎంపీడీఓ కె.సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. గురువారం మెటీరియల్‌ను తరలిస్తుండగా స్థానిక నాయకులు పేర్ని ఆదినారాయణ మూర్తి, రెడ్డి నాగేశ్వరరావు, పెంకే ఏడుకొండలు, శీలి రాజు, జి.నూకరాజు, జి.గోవిందు తదితరులు అడ్డుకున్నారు. దీనిపై ప్రశ్నించగా సర్పంచ్ భర్త దురుసుగా ప్రవర్తించారని, స్థానిక వార్డు సభ్యుల తీర్మానం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అభివృద్ధి పనులు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టాలని కోరారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్లు Dr.B.R.A.కోనసీమ జిల్లా, అమలాపురం మండలం, అమలాపురం కాపురస్తులు యెందూరి సత్యనారాయణ మూర్తి గారి కుమారులు 1.నాగేశ్వరరావు 2.వెంకటారావు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం జనం యావన్మందికి తెలియచేయునది ఏమనగా

మాలో ఒకటవ ఆసామి తన తాలూకు రిజిస్టర్డ్ దాన పట్టా (డూప్లికేట్ కాపీ) ది.10.01.2020 దా నెం.219/2020 పోగొట్టుకుని యున్నారు మరియు 2 వ ఆసామి తన తాలూకు రిజిస్టర్డ్ దాన పట్టా ది.10.01.2020 దా.నెం.220/2020 ఒరిజినల్ & డూప్లికేట్ కాపీలు మొదటి ఆసామికి ఇవ్వగా అతని కస్టడీ లో పోయినవి. పైన వ్రాసిన దాన పట్టాలు వారి సోదరులు వెంకటరామయ్య మరియు సత్యనారాయణ వద్ద నుండి పొందియున్నారు.

పైన ఉదాహరించిన డాక్యుమెంట్స్ హామీగా పెట్టుకుని ఎవరైనా వ్యక్తులు కాని, బ్యాంకులు కాని, ఫైనాన్సు సంస్థలు కాని ఋణము పొందినా మరియు ఇతర వ్యవహారముల రీత్యా సదరు రిజిస్టర్ డాక్యుమెంట్లు ఎవరి వద్ద ఉన్నను ఈ నోటీసు అందిన 5 రోజులలోగా అభ్యంతరములు పైన ఉదాహరించిన అడ్వకేట్ అడ్రసుకు ఆధారాలతో తెలియచేయవలెను లేనిచో పైన డాక్యుమెంట్ల తాలూకు షెడ్యూల్ ఆస్తిని నిష్పూచీ ఆస్తిగా భావించి నా క్లయింట్ లు ఇరువురు ఋణమును పొందెదరు, గడువు అనంతరము వచ్చే క్లైములు చెల్లనేరవు.

Schedule property covered under Regd. Gift deed doc No.219/2020

A SCHEDULE

Dr.B.R.AKonaseema District erstwhile East Godavari District, Amalapuram SRO, Amalapuram Municipality, 1.R.S.No.432/2 - ac 0-02 ½ cents & 2.R.S.No.431/3 - ac 0-15 cents total comes to ac 0-17 ½ cents = 847 sq.yds bounded by

East : Daba of Pochigolla Narasimharao; South : Site of Rekapalli people; West : Site of Rekapalli people; North: K.N.F Road

Within the above boundaries an undivided extent of 34.6 sq.yds out of ac 0-17 ½ cents (847 Sq.Yds)

B SCHEDULE

Part of Fourth floor south side 1430sft plinth area out of 2860 sft, of the commercial complex with name ""SAI YENDURI R.R. TOWERS" with stilt+G+4 upper floors, constructed in the entire A schedule property bounded by

East : Open to sky; South : Open to sky; West : Open to sky; North : Today Y.Venkataramayya and Y.Satyanarayana gifted to Y.Venkatachalam for a plinth area of 1430 sft.

Within the above boundaries, 1430sft together with parking place in stilt floor with common rights.

Regd. Gift deed doc No.220/2020

A SCHEDULE

Dr.B.R.AKonaseema District erstwhile East Godavari District, Amalapuram SRO, Amalapuram Municipality,

1.R.S.No.432/2 - ac 0-02 ½ cents, 2.R.S.No.431/3 - ac 0-15 cents total comes to ac 0-17 ½ cents = 847 sq.yds bounded by

East : Daba of Pochigolla Narasimharao; South : Site of Rekapalli people; West : Site of Rekapalli people; North : K.N.F Road

Within the above boundaries an undivided extent of 34.6 sq.yds out of ac 0-17 ½ cents

B SCHEDULE

Part of Fourth floor, north side 1430 sft plinth area out of south side 2860 sft, of the commercial complex with name ""SAI YENDURI R.R. TOWERS" with stilt+G+4 upper floors, constructed in the entire A schedule property bounded by

East : Open to sky; South : Today Y.Venkataramayya and Y.Satyanarayana gifted to Y.Nageswara Rao; West : Open to sky; North : Space belongs to Y.Nageswara Rao

Within the above boundaries, 1430sft together with parking place in stilt floor with common rights.

N.SITARAMA RAJU, B.Com., B.L., Advocate,
D.No. 10-241, Palla Venkata Rao St.,
Amalapuram - 533201

Date : 17-04-2025